ఘనంగా జాతీయ విద్యాదినోత్సవం

భైంసాటౌన్: దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యాదినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో ఎమ్మెల్యే పి రామారావు పటేల్, భైంసా ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్‌లు మౌలానా చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్రిన్సిపాల్ ఎంఏ జబ్బార్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఫారూక్, ఎస్ఎస్‌యూఐ నాయకుడు అంజాద్ షేక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): స్థానిక జెడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హెచ్ఎం కిషన్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సారంగాపూర్: దేశ తొలివిద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్‌కలాం అజాద్ అడుగుజాడల్లో విద్యార్థులు నడవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమండ్ అలీ అన్నారు. చించోలి(బి) సమీపంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో జాతీయ విద్యాదినోత్సవాన్ని నిర్వహించారు. కలాం గుణం సొసైటీ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్జుమండ్ అలీ మాట్లాడారు. విద్యార్థులు బాగా చదవాలన్నారు. అనంతరం చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించారు. ప్రిన్సిపాల్ ప్రకాశ్, ఉపాధ్యాయులు ఉన్నారు.



భైంసాటౌన్: పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పటేల్, ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్

నిర్మల్‌టౌన్: దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చూపిన బాటలో నడుద్దామని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట సోమవారం ఆయన జయంతిని కలాంగుణం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అబుల్ కలాం, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. అబుల్ కలాం స్మారక క్లాక్ టవర్ నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు. కలాం గుణం సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ మాట్లాడుతూ 22 ఏళ్లుగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్మారకార్థంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఖామర్ అహ్మద్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రాము, నాయకులు అయ్యన్న గారి పోశెట్టి, సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ చాంద్ పాషా, పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ బిన్ అలీ, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్, పట్టణ కోశాధికారి షేక్ షాదుల్లా హుస్సేన్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు షేక్ షకీల్ అహ్మద్, మండల అధ్యక్షుడు సయ్యద్ బషీర్, గౌరవ అధ్యక్షుడు ఎంఏ ఖదీర్, మహమ్మద్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌తో పాటు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మైనార్టీ జేఏసీతోపాటు ఎండీసీ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని నిర్వహించారు. అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. అంతకముందు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్ఎం రాజేశ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోష్, మాజీ వైస్‌చైర్మన్ అబ్దుల్ కలీల్, మైనార్టీ స్కూల్ ప్రిన్సిపాల్ సత్యం, నాయకులు అమానుల్లాఖాన్, షబ్బీర్‌పాషా, దయానంద్, రమేశ్, మోహిద్ తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం: విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని లోకేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గౌతం అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ విద్యాదినోత్సవాన్ని నిర్వహించారు. అధ్యాపకులు విఠల్, చిన్నయ్య, వినోద్‌కుమార్, వెంకటేశ్వర్లు, హరీశ్, ప్రమీలరాణి, నవీన్ ఉన్నారు.

కుంటాల: కుంటాల శాంతినికేతన్ పాఠశాలలో మౌలానా అబుల్ కలాం అజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ సంతోష్, డైరెక్టర్ ప్రవీణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


నర్సాపూర్(జి): నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


సారంగపూర్: సన్మానిస్తున్న అర్జుమండ్ అలీ


నిర్మల్‌టౌన్: నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్


ఖానాపూర్: జయంతి వేడుకల్లో నాయకులు

కదిలిన యంత్రాంగం

- భైంసాలో తూనికలు, కొలతల శాఖ తనిఖీలు
- పలు ఎలక్ట్రానిక్ కాంటాలకు స్టాంపింగ్


గాంధీగంజ్‌లో కాంటాకు స్టాంపింగ్ వేస్తున్న తూనికలు, కొలతల శాఖ అధికారి

సాక్షి ఎఫెక్ట్..

భైంసాటౌన్: 'పాత కాంటాలతోనే పంట తూకం' శీర్షికన 'సాక్షి'లో గతనెల 19న ప్రచురితమైన కథనానికి ఎట్టకేలకు తూనికలు, కొలతల శాఖ అధికారులు స్పందించారు. జిల్లా అధికారి భూలక్ష్మి ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీగంజ్‌లోని ప్రైవేట్ వ్యాపారుల కాంటాలతోపాటు మండలంలోని మాటేగాం ప్రభుత్వ సోయా కొనుగోలు కేంద్రంలోని ఎలక్ట్రానిక్ కాంటాలకు అధికారులు సోమవారం స్టాంపింగ్ చేశారు. ఆన్‌లైన్‌లో నమోదైన 40 కాంటాలకు స్టాంపింగ్ చేసినట్లు జిల్లా అధికారి పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, గంజ్‌లోని పలు ఎలక్ట్రానిక్ కాంటాలకు ఇప్పటికి స్టాంపింగ్ చేయలేదు. కొన్నింటికి సీలు వేసినా స్టాంపింగ్ చేయలేదు. మరికొన్ని అసలు సీలు లేకుండానే ఉన్నాయి. ఓ వైపు స్టాంపింగ్ లేని, సీలు లేని కాంటాలపై తూకాలు జరుగుతున్నా.. తనిఖీ చేయకుండా, తూతూ మంత్రంగా స్టాంపింగ్ చేసి చేతులు దులుపుకున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

క్లుప్తంగా

ఇష్టపడి చదవాలి


కళాశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ముధోల్: విద్యార్థులు ఇష్టపడి చదవాలని ఎమ్మెల్యే రామారావుపాటిల్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే జూనియర్ బాలికల కళాశాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు పేరు తీసుకువాలన్నారు. ఇటీవల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అదేవిధంగా బాలికల జూనియర్ కళాశాల ప్రారంభించామన్నారు. స్థానిక నాయకులు, అధికారులు ఉన్నారు.

'మోదీతోనే దేశ సర్వతోముఖాభివృద్ధి'

భైంసాటౌన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రధాని మోదీ నేతృత్వంలోనే దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పి.రామారావు పటేల్ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోమవార భోకర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్‌రావు చౌహన్ కూతురు, న్యాయవాది జయ చౌహాన్ అభ్యర్థిత్వాన్ని బలపర్చాలని ప్రజలను కోరారు.

నృత్యోత్సవంలో ఇద్దరికి పురస్కారం


పురస్కారం అందుకుంటున్న వరణ్య

ముధోల్/నర్సాపూర్(జి): భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో అయోధ్యలో జరిగిన రామలల్లా నృత్యోత్సవంలో ఇద్దరు ప్రతిభ కనబర్చారు. ముధోల్‌కు చెందిన వరణ్య, నర్సాపూర్(జి) మండల కేంద్రానికి చెందిన హరిశ్రీ కూచిపూడి నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనబర్చి పురస్కారం అందుకున్నారు. వరణ్యను ఆమె తల్లిదండ్రులు భుజంగ్ నాగేష్‌-సరితరాణి, హరిశ్రీని తల్లిదండ్రులు ఆడెపు నవనీత-మహేందర్, గ్రామస్తులు అభినందించారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రొసీడింగ్ అందజేత


ప్రొసీడింగ్ కాపీ అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే

భైంసాటౌన్: కుభీర్ మండలం పాంగ్రా గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షల నిధులు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బి.నారాయణ్‌రావు పటేల్ తెలిపారు. పట్టణంలోని తన నివాసంలో సోమవారం గ్రామస్తులకు ప్రొసీడింగ్ కాపీ అందజేశారు. బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శంకర్ చంద్రే, మాజీ ఎంపీపీలు రాంచందర్‌రెడ్డి, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

ఖానాపూర్: మండలంలోని బాదనకుర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తుప్ప నరేందర్‌కు పితృవియోగం కావడంతో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి క్యా జాన్సన్‌నాయక్ కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. గ్రామానికి చెందిన పి.లక్ష్మి గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. ఆయన వెంట నాయకులు శ్రావణ్, మహేందర్, నరేందర్, సంతోష్, రాజేశ్వర్ ఉన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

నిర్మల్‌టౌన్: సారంగాపూర్ మండలం చించోలి (బి) సమీపంలో గల మహబూబ్ ఘాట్ అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిర్మల్ ఎఫ్ఆర్వో రామకృష్ణ ఓ తెలిపారు. ఆదివారం అర్ధరాత్రి మహబూబ్ ఘాట్ ప్రాంతంలో పెద్దపులి సంచరించిందని పేర్కొన్నారు. అటువైపు వెళ్లే వాహనదారులు గుర్తించి వీడియో తీయడంతో పాటు నేరడిగొండ పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వగా అటవీశాఖ అప్రమత్తమైందన్నారు.

పెంబి: పెంబి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎఫ్ఎస్‌వో రత్నయ్య అన్నారు. మండలంలోని ఖానాపూర్ రేంజ్ పరిధిలోని మందపల్లిలో సోమవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సారంగపూర్ మండలంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు ఆనవాళ్లు ఉన్నాయన్నారు. ఎఫ్‌బీవోలు రాంచందర్, అనుపమ ఉన్నారు.

గ్రంథాలయం ప్రారంభం

తానూరు: మండలంలోని కోలూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం రూమ్ టు రీడ్ మోడల్ గ్రంథాలయాన్ని ఎంఈవో నరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల కోసం గ్రంథాలయంలో పుస్తకాలు అందుబాటులో ఉంచామన్నారు. నాయకులు శ్రీనివాస్, సురేశ్ పటేల్, హెచ్ఎం ముత్తన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

- ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ హాదీ

సారంగపూర్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ హాదీ కోరారు. మండలంలోని బీరవెల్లి, ప్యారమూర్, తాండ్ర(జి), కంకెట గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. ఏఎంసీ వైస్‌చైర్మెన్ శంకర్‌రెడ్డి, బీరవెల్లి మాజీ సర్పంచ్ రవీంద్రనాథ్‌రెడ్డి, నాయకులు లింగారెడ్డి, స్థానిక రైతులు, మార్కెట్ డైరెక్టర్లు, ఐకేపీ సిబ్బంది, తదితరులున్నారు.


ప్యారమూర్‌లో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ హాదీ

ఖానాపూర్: కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం పేర్కొన్నారు. మండలంలోని మేడంపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. మాజీ సర్పంచ్ గుగ్లావత్ రాజునాయక్, నాయకులు ఆకుల వెంకాగౌడ్, దయానంద్, జంగిలి శంకర్, నిమ్మల రమేశ్, తోట సత్యం, బిక్కి చిన్నరాజన్న, అమానుల్లాఖాన్, ఐకేపీసీసీ బీక్‌సింగ్ ఉన్నారు.

రైతులకు అవగాహన

సోన్: దళారులను నమ్మి మోసపోవద్దని ఐకేపీ నేపీఎం గంగామణి అన్నారు. మండలంలోని బొప్పారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో సోమవారం రైతులకు అవగాహన కల్పించారు. సన్న రకానికి ప్రభుత్వం మద్దతు ధర రూ.2300 బోనస్ 500, దొడ్డు రకం ఏ గ్రేడ్‌కు రూ.2320, సాధారణ రకానికి రూ. 2300 చెల్లిస్తోందన్నారు. సీసీ శ్రీనివాస్, రమణారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తిక దీపారాధన


లోకేశ్వరం శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

భైంసాటౌన్: కార్తికమాసం సందర్భంగా పట్టణంలోని సుభద్రవాటిక శ్రీ సరస్వతి శిశుమందిర్ ఆధ్వర్యంలో దీపారాధన భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. స్థానిక చెరువుకట్ట మహాదేవుని ఆలయంలో పాఠశాల విద్యార్థులు దీపాలు వెలిగించి, ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు దీపారాధన ప్రాముఖ్యత వివరించారు. పాఠశాల కార్యదర్శి కటకం సాయినాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వర ఆలయంలో అర్చకులు చక్రపాణి నర్సింహామూర్తి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం పుర వీధుల గుండా మహిళల మంగళహారతుల మధ్య కాగడాలతో ఊరేగింపు చేపట్టారు. ఆలయకమిటీ అధ్యక్షుడు అడ్డగట్ల రాజన్న, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కుంటాల: సూర్యాపూర్ రాజరాజేశ్వరాలయం, ఓలా శివాలయం,కుంటాల మహాదేవుని, శ్రీ ఉమా మహేశ్వర ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. సోమవారం ఉదయం పుణ్య స్నానాలు ఆచరించి దీపాలను వెలిగించి పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

లోకేశ్వరం: మండల కేంద్రంలోని శివాలయంలో కార్తీక దీపోత్సవం నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దీపాలను వెలించారు. వీడీసీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని గండిరామన్న దత్తసాయి ఆలయంలో పూజలు అనంతరం అన్నదానం నిర్వహించారు. సాయిదీక్ష సేవాసమితి సభ్యులు లక్కడి జైపాల్‌రెడ్డి, ఉప్పుల నందు, శ్రీనివాస్, రాజేష్ పాల్గొన్నారు.

ఎన్యుమరేటర్లకు సహకరించాలి

సోన్: సర్వే చేసే ఎన్యూమరేటర్లకు సహకరించాలని జెడ్పీ సీఈవో, మండల ప్రత్యేకాధికారి గోవింద్ సూచించారు. మండలంలోని గంజాల్ గ్రామ పంచాయితీ పరిధిలో కొనసాగుతున్న సర్వేను ఎంపీడీవో సురేశ్‌తో కలిసి సోమవారం పరిశీలిచారు. మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో సర్వే ప్రశాంతంగా కొనసాగుతుందని తెలిపారు. సర్వే చేయడానికి ఒక కుటుంబానికి 30 నిమిషాల సమయం పడుతుందని తెలిపారు. వివరాలు సేకరించేటప్పుడు కోడ్‌లనును జాగ్రత్తగా వేయాలని ఎన్యూమరేటర్లకు సూచించారు.

సారంగపూర్: రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న కుల, ఆర్థిక, సామాజిక, రాజకీయ, కుటుంబ సర్వే గ్రామాల్లో సోమవారం కొనసాగింది. ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అతికించడంతోపాటు వివరాలను సేకరించారు. మండల కేంద్రంలో సర్వేను తహశీల్దార్ శ్రీదేవి పరిశీలించారు.

కడెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్డీవో, మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి పేర్కొన్నారు. కొత్త మద్దిపడగ, లక్ష్మీసాగర్, గ్రామల్లో చేపట్టిన సమగ్ర సర్వేలో పాల్గొని ఎన్యుమనేటర్లకు పలు సూచనలు చేశారు.

లక్ష్మణచాంద: మండలంలో చేపడుతున్న సర్వే సోమవారంతో మూడో రోజు చేరింది. ఎంపీడీవో రాధ, తహసీల్దార్ జానకి, ఎంపీవో అమీర్ ఖాన్‌లు సర్వేను పరిశీలించారు.

తానూరు: కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని దౌలతాబాద్, తానూరులో గ్రామాల్లో సర్వే తీరును సోమవారం పరిశీలించారు. ఇప్పటివరకు నిర్వహించిన సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అబ్దుల్ సమద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


గంజాల్‌లో సర్వేను పరిశీలిలిస్తున్న జెడ్పీ సీఈవో

నర్సాపూర్(జి): చాక్‌పల్లి, డొంగుర్గాం గ్రామాల్లో చేపడుతున్న సర్వేను మండల ప్రత్యేక అధికారి అంజి ప్రసాద్ సోమవారం పరిశీలించారు. ఏఈవో గణేశ్ తదితరులు ఉన్నారు.

కుంటాల: మండలంలో ఇంటింటికి స్టిక్కర్ వేసి కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేస్తున్నారు. ఎంపీడీవో లింబాద్రి,ఎంపీవో ఎంఏ రహీం ఖాన్ సోమవారం సర్వే తీరును పరిశీలించారు.

లోకేశ్వరం: సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాలని ఎంపీడీవో వెంకటరమేశ్ అన్నారు. మండలంలోని పిప్రి, అర్లి, గొడిసెరా,నగర్, గడ్‌చాందలో నిర్వహించే సర్వేను సోమవారం పరిశీలించారు. సర్వే అధికారులు సురేష్‌గౌడ్ ఉన్నారు.

కడెం అడవుల్లో అటవీ కళాశాల విద్యార్థులు


గంగాపూర్ అడవుల్లో విద్యార్థులు

కడెం: ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు (ఎఫ్‌సీఆర్) ములుగుకు చెందిన ఐదుగురు విద్యార్థులు సోమవారం కడెం అడవుల్లో పర్యటించారు. మండలంలోని గంగాపూర్, దత్తోజీపేట్ ఆటవీ ప్రాంతంలో వాచ్‌టవర్లు, సాసర్ ఫీట్లను పరిశీలించారు. ఆటవీ, వన్యప్రాణి సంరక్షణకు చేపడుతున్న చర్యల గురించి డీఆర్వో ప్రకాశ్ వివరించారు.

'ట్రిపుల్‌ఐటీ సెక్యూరిటీ సిబ్బందిపై చర్య తీసుకోవాలి'

భైంసాటౌన్: బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థిని ఆత్మహత్యపై శాంతియుతంగా నిరసన తెలిపిన ఏబీవీపీ నాయకులపై దాడి చేసిన వర్సిటీ సెక్యూరిటీ సిబ్బందిపై చర్య తీసుకోవాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్ డిమాండ్ చేశారు. సిబ్బంది దాడిలో విద్యార్థి నాయకుడికి తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్‌కు తరలించారన్నారు.

కొనసాగుతున్న చండీయాగం

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట నిర్వహిస్తున్న శ్రీ వైష్ణవ ఆయుత చండీఅతిరుద్ర మహాయాగం కొనసాగుతోంది. లోక కల్యాణం కోసం మహాయాగ మహోత్సవాలు ఈనెల 10 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్నారు. సోమవారం శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద సరస్వతి స్వామిజీ ఆధ్వర్యంలో హోమాలు ఏర్పాటు చేశారు.

వివాహిత ఆత్మహత్య కేసులో నిందితుల రిమాండ్

దస్తురాబాద్: వివాహిత ఆత్మహత్య కేసులో భర్తతోపాటు అత్తమామలను రిమాండ్‌కు తరలించినట్లు నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఈ మేరకు వివరాలు వెల్లడించారు. మండలంలోని రేవోజీపేటకు చెందిన సంద లతను భర్త నాగరాజు, అత్త,మామ సత్తవ్వ, వెంకటిలు అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేశారు. మనస్తాపంతో ఇంట్లో బాత్రూంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించారు.


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ గంగారెడ్డి

సమావేశంలో ఎస్సై శంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం

ఖానాపూర్: పట్టణంలోని కొమురం భీం చౌరస్తాలో గల శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షిక ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా పండితులు కృష్ణశాస్త్రి, హరీశ్ ఆచార్యల ఆధ్వర్యంలో మూల విరాట్ విగ్రహానికి పంచామృతాభిషేకం, పతాకావిష్కరణ, గణపతి పూజ, పుణ్యాహవచనం, యజ్ఞోపవీత ధారణ, యజ్ఞశాల ప్రవేశం, తదితర పూజలు చేపట్టారు. ఆలయం నుంచి గోదావరి వరకు ఉత్సవమూర్తుల ఊరేగింపు, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. మంగళవారం శ్రీ గోవిందమాంబ సమేత శ్రీవిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామిల కల్యాణ మహోత్సవం, అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సభ్యులు పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేడు విద్యుత్ అంతరాయం

కుంటాల: మండలంలోని కల్లూరు 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతు కారణంగా మంగళవారం సరఫరాలో అంతరాయం కలుగుతుందని సబ్ ఇంజనీర్ మధు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

సన్మానం

ఖానాపూర్: పట్టణంలోని ఏడీసీసీ బ్యాంక్ నూతన మేనేజర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కల్పనను సోమవారం సత్తనపల్లి పీఏసీఎస్ చైర్మన్ అమంద శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. డైరెక్టర్లు, నాయకులు, సిబ్బందితో కలిసి ఆమెను సన్మానించారు. నామెడ దర్మరాజు, నబీ, తుదిగేని రాజలింగు, జగడం గాంధీ, కోల రాజేందర్, కుమార్, తదితరులు ఉన్నారు.

విద్యుత్ అంతరాయంతో ఇక్కట్లు

ఖానాపూర్: పట్టణంలోని పలు విద్యుత్ స్తంభాల ఏర్పాటులో భాగంగా అధికారులు సోమవారం మధ్యాహ్నం వరకు సరఫరా నిలిపివేసి మరమ్మతు చేపట్టారు. ముందస్తు సమాచారం ఇవ్వకపోవడంతో ఇక్కట్లు పడ్డామని వ్యాపారులు పేర్కొన్నారు.

నిత్యావసరాల అందజేత

ఖానాపూర్: పట్టణంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తృతీయ వార్షికోత్సవంలో భాగంగా అన్న సంతర్పణ కార్యక్రమానికి మాజీ మంత్రి ఐకేరెడ్డి పీఏ కృష్ణంరాజు సోమవారం పలు నిత్యావసర సరుకులను అందజేశారు. అంతకుముందు ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ నాయకులు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్‌కు ఆహ్వానం అందజేశారు. ఆలయకమిటీ సభ్యులు, నాయకులు ఉన్నారు.

విద్యార్థుల ప్రతిభ

కుంటాల: కరాటే ఉషు రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 9, 10 న రంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సీబీఎస్ఈ ఇంటర్నేషనల్ పాఠశాలలో నిర్వహించారు. కుంటాలలోని విజయసాయి పాఠశాల చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. చరణ్ కుమార్ సిల్వర్, వరుణ్ సందేశ్ బ్రౌన్ మెడల్స్ సాధించారు. ప్రిన్సిపాల్ పంగెర స్వప్న సోమవారం వారిని సన్మానించారు. వైస్ ప్రిన్సిపాల్ మురళి, పీఈటీ రాథోడ్ అరవింద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి

సారంగపూర్: పశువులకు గాలికుంటు నివారణ టీ కాలు తప్పనిసరిగా వే యించాలని జిల్లా పశువైద్యాధికారి బాలిగ్ అహ్మద్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎన్ని గ్రామాల్లో పశువులకు టీకాలు వేశారని స్థానిక పశువైద్యాధికారి శ్రీకర్‌రాజుని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అక్కడే పశువులకు టీకాలు వేశారు.

అదృశ్యం

సోన్: జగిత్యాల జిల్లా వల్లంపల్లికి చెందిన సందెల మీనయ్య అదృశ్యమైనట్లు ఎస్సై గోపి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మీనయ్య తన అత్తగారింటికి ఈనెల 1న మండలంలోని కూచన్‌పెల్లికి వచ్చాడు. తిరిగి మరుసటి రోజు వల్లంపల్లికి వెళ్తున్నానని చెప్పి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.